# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత



ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :8 ఆదివారం01 జూన్ 2025

DIGITAL EDITION


# మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాట








## అంగరంగ వైభవంగా ముగిసిన ప్రపంచ సుందరిల పోటీలు

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా సాగిన ప్రపంచ సుందరి 2025 పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపాల్గొన్నారు.ఉత్కంఠభరితంగా సాగిన గ్రాండ్ ఫినాలెలో థాయ్‌లాండ్‌కు దేశానికి చెందిన "ఓపల్ సుచాట చుంగ్‌సీ" 72 వ ప్రపంచ సుందరి ( 2025) గా నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి హాజరైన ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య మిస్ వరల్డ్ విజేతగా నిలిచిన ఓపల్ సుచాటకు 71వ ప్రపంచ సుందరి క్రిస్టినా పిస్కోవా కిరీట ధారణ చేశారు. ముఖ్యమంత్రి గారి సమక్షంలో మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ గారు ప్రపంచ సుందరి విజేతను ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రపంచ సుందరి ఓపల్ సుచాటకు అభినందనలు తెలియజేశారు. మిగతా కేటగిరీల విజేతలకు కూడా అభినందనలు తెలిపారు. "తెలంగాణ సంస్కృతి, వారసత్వం, చరిత్ర, విలువలు, ప్రపంచానికి చాటాం. ప్రపంచ నలుమూలల నుంచి విచ్చేసిన సందర్శకులకు తెలంగాణ రైజింగ్ దార్శనికతను చూపించాం" అని ముఖ్యమంత్రి అన్నారు.చివరి దశలో ఖండాల వారిగా టాప్‌లో నలుగురు విజేతలుగా నిలవగా చివరి పోటీలో ప్రపంచ సుందరి కిరీటం ఓపల్ సుచాటను వరించింది. ఈ 72 వ మిస్ వరల్డ్ పోటీల్లో 108 దేశాల నుంచి కంటెస్టెంట్లు పాల్గొన్నారు. ఈ నెల 7 వ తేదీన ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీల్లో వివిధ కేటగిరీల్లో అనేక దశల్లో విజేతలుగా నిలిచారు. ప్రపంచ సుందరి ఎంపిక అనంతరం హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మిస్ వరల్డ్ 2025 పోటీలు ముగిసినట్టుగా ప్రకటించారు.పోటీకి హాజరైన కంటెస్టెంట్లు తెలంగాణలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించగా, హైదరాబాద్ ఆతిథ్యం అత్యద్భుతమని కంటెస్టెంట్లు ఆనందం వ్యక్తం చేశారు. "తెలంగాణ జరూర్ ఆనా" నినాదం ప్రస్తుతం విశ్వవ్యాప్తమైంది.

## అంగన్వాడీలకు శుభవార్త



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కు ప్రభుత్వం శుభవార్త అందించింది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పదవీ విరమణ వయస్సు ను పెంచింది.పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కాగా ప్రస్తుతం అంగన్వాడీ టీచర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. లక్ష ఉండగా తాజా ఉత్తర్వుల్లో దానిని రూ.2 లక్షలకు పెంచింది. అలాగే అంగన్వాడీ హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.50 వేల ఉండగా.. దానిని రూ.లక్షకు ప్రభుత్వం పెంచింది. అంగన్వాడీ సిబ్బంది పదవీ విరమణ వయసు 65 సంవత్సరాలు కాగా ఎవరైన వివిధ కారణాలతో 60 ఏళ్లు దాటిన తర్వాత వీఆర్ఎస్ తీసుకునే టీచర్లకు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## రేషన్ వద్దనుకుంటే.. డబ్బులు ఇస్తాం

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ షేర్ చేసుకున్నారు. రేషన్ షాపుల వద్దనే నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తామని సీఎం చంద్రబాబువెల్లడించారు.ఒకవేళ రేషన్ సరుకులు వద్దనుకుంటే డి బి టి పద్ధతిలో నగదు ఇస్తామని అనౌన్స్ చేశారు. రేషన్ షాప్ లు జూన్ 1 నుంచి 15వ తేదీ తీసి ఉంటాయని స్పష్టం చేశారు.





## తెలంగాణ జాతిపితకు నోటీసులా?



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ జాతిపితకు నోటీసులు ఇవ్వడం ఏంటని ఆమె మండిపడ్డారు. కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే.. తెలంగాణ సమాజానికి ఇచ్చినట్లే అన్నారు. కేసీఆర్ మీద ఈగ వాలినా ఊరుకోము అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు కవిత. జ్యుడీషియల్ కమిషన్ కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ నిరసనకు పిలుపునిచ్చారు కవిత.జూన్ 4న మహాధర్నా చేయబోతున్నామని కవిత తెలిపారు. జూన్ 4న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నిరసన చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం జరుగుతుందన్నారు కవిత. శనివారం సాయంత్రం నగరంలోని బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి సంస్థ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు. ఇక జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోయే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ను కవిత రిలీజ్ చేశారు. అనంతరం కేసీఆర్ కు నోటీసులా.. సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు.

## కవిత తాటాకు చప్పుళ్లకు బీజేపీ భయపడదు



ప్రజా గొంతుక డెస్క్ కవిత తాటాకు చప్పుళ్లకు బీజేపీ భయపడదని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారుసామాజిక తెలంగాణ అని కవిత చెల్లెలు కొత్త నినాదం ఎత్తుకున్నదంటూ ఎద్దేవా చేశారు. 2014లో ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలకు మాత్రమే మంత్రి పదవులిచ్చారని.. ఆనాడు మీ నాన్నను ఎందుకు బీసీలకు పదవులు ఇవ్వలేదని అడగలేదు.? అని ప్రశ్నించారు. ఆనాడు సామాజిక న్యాయం ఎటు పోయిందని నిలదీశారు. అయినా తాటాకు చప్పుళ్లకు.. ఉడుత ఊపులకు బీజేపీ పార్టీ భయపడదని తెలిపారు.

## నేడే శ్రీ చండిక అమ్మవారి ఆలయ తృతీయ వార్షికోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 31:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, చండి గ్రామంలో శ్రీ చండిక అమ్మవారి ఆలయ తృతీయ వార్షికోత్సవం నేడే అనగా ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు చండీ అమ్మవారికి విశేష అభిషేకం, 11 గంటలకు రుద్ర హెూమం,1 గంటకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ పూజారి తెలియజేశారు. కావున పరిసర ప్రాంతాల భక్తులందరూ విచ్చేసి అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కావాల్సిందిగా, అలాగే భక్తులు ధన రూపేనా అయినా వస్తురూపమైన, సేవ రూపైన సహకరించగలరని కోరడం జరిగింది.

## తెలంగాణ నేత్ర దాతల అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ గా వడ్డేపల్లి మనోహర్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




మంచిర్యాల గుడిపేట్ 13 వ బెటాలియన్ లొ శనివారం ఆత్మహత్యల నివారణ సదస్సు నిర్వహించినారు ముఖ్య అతిథిగా డాక్టర్ పరికిపండ్ల అశోక్ డాక్టర్ గుమ్మడివెల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని బీసీ ఉద్యమ నాయకుడు ప్రజల జీవన ప్రమాణాలు మార్పు కోసం పనిచేస్తున్న వడ్డేపల్లి మనోహర్ కి తెలంగాణ నేత్ర అవయవాల శరీర దాతల అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ కన్వీనర్ గా నియమించినారు ఈ సందర్భంగా వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ ఇంత పెద్ద అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేసినారు ప్రజలలో నేత్రదానము, అవయవాల దానము శరీర దానం పైన జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ప్రజలకి అవగాహన కల్పిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు

## పంటల మార్పిడితో అధిక దిగుబడి.. ఏవో మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



రైతులు తమ వ్యవసాయ భూముల్లో ప్రతి ఏట ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి సూచించారు శనివారం మండలంలోని వట్టి కోడు గ్రామంలో పంటల మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగులో రసాయన ఎరువులు వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు మండలంలో ఎక్కువగా పత్తి పంట సాగు చేస్తున్నారని అది కాకుండా కందులు పెసర్లు పంటలు వేస్తే అధిక లాభదాయకం పొందవచ్చునని అన్నారు రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ గౌతమి రైతులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

-రైతుల ఇబ్బందులు కనిపించట్లేదా-అధికారులు సందర్శించిన కొనుగోలులో జాప్యం
భువనగిరి మే 31 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లాలోని.వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో వరి ధాన్యం కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకనా సాగుతున్నాయని,వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు వరికుప్పల మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంతో సమీపిస్తున్నాడంతో ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది అకాల వర్షాలు కురిసి ధాన్యం పరిస్థితి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతూడడంతో వర్షాలు పడి రైతులకు ఇబ్బందిలు తలెత్తుతున్నయని,వర్షానికి ధాన్యం తడిసే పరిస్థితి ఏర్పడిందని,రైతులు వాపోతున్నారని.ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు..




## తాటిబెల్లంటీషాప్ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు బాలకుసుమ ప్రింటింగ్ ప్రెస్ పక్కన తాటి బెల్లం టీ షాప్ ప్రారంభించడం జరిగినది. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,మాజీ కౌన్సిలర్ సంధగల్ల విజయ సతీష్, గోపగోని లక్ష్మణ్, నాయకులు మొగుదాల రమేష్, బత్తుల విప్లవ్, మాధగోని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ లో నేడు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సమావేశం

మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిడి కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో జూన్ 1 ఆదివారం రోజున రామకృష్ణాపూర్ పట్టణంలోని ఎస్ ఆర్ కె స్కూల్ ఆవరణలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు రామిడి కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగును.ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం నూతన కమిటీ సంఘం బలోపేతం చేయడం కొరకు నూతన భవనం ఏర్పాటు చేయడం విషయంలో చర్చించడం జరుగుతుంది. అని పేర్కొన్నారు మున్నూరుకాపు కుల బాంధవులు,పాత కమిటీ సభ్యులు,యువత,మహిళలు పెద్ద ఎత్తున హాజరయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.



## మానవత్వంతో మొబైల్ ఫోన్ అందించిన కండక్టర్ చంద్రయ్య

కండక్టర్ చంద్రయ్యను అభినందించిన డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కొత్తల బాద్ నుండి పరిగి వస్తున్న బస్సులో, కుసుమ సముద్రం గ్రామానికి చెందిన అనిత ప్యాసింజర్ బస్సులో తన మొబైల్ ఫోను మర్చిపోవడం జరిగింది, అది గమనించిన పరిగి ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ చంద్రయ్య, తన నిజాయితీతో పి 003 సర్వీస్ డ్యూటీ కి చెందిన బస్సులో కండక్టర్ చంద్రయ్య కి మొబైల్ ఫోన్ దొరకడం జరిగింది,తన నిజాయితీతో అనిత ను డిపోకి పిలిపించి సెక్యూరిటీ సిబ్బంది ఎస్టిఐ సమక్షంలో వారి మొబైల్ ఫోన్ వారికి అందజేయడం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న పరిగి డిపో మేనేజర్ వై సుఖేందర్ రెడ్డి కండక్టర్ చంద్రయ్యను అభినందించడం జరిగింది.

## పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి - పర్వతపూర్ రోడ్డులోని గుంతలకు లిప్యాచ్ వర్క్ప్రారంభం

మున్సిపల్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేసిన తుంగతుర్తి రవి..

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి -పర్వతపూర్ రోడ్డులోని గుంతలతో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యల పరిష్కారానికి , స్థానిక ప్రజల అవస్థలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ తుంగతుర్తి రవి సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగినది.తక్షణమే స్పందించిన కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ సంబంధిత డీఈ , మున్సిపల్ సిబ్బందిచే ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, పనులు వేగంగా ప్రారంభించిన కమిషనర్ త్రిలేశ్వర్, మున్సిపల్ డీఈకి అలాగే బాధ్యతతో స్పందించిన పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మున్సిపల్ అధికారులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగినది.



## వరంగల్ కు తరలివెళ్లిన ఎమ్మార్పిఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ భారత రాష్ట్రపతి చేతుల మిదిగా పద్మ శ్రీ అవార్డు అందుకోని మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం వరంగల్ గడ్డ పై అడుగు పెడుతున్న సందర్భంగా చౌటుప్పల్ మండలం నుండి ఎమ్మార్పిఎస్ యాదద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్వర్యంలో స్వాగతం పలకడం కోసం తరలి వేళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ కేవలం వర్గికరణ కోసమే కాకుండా సమాజం కోసం అనేక ఉద్యమాలు చేశారు కనుకేనే వారికి పద్మ శ్రీ అవార్డు రావాడం జరిగింది ఇది కేవాలం మాదిగ జాతికి దక్కిన గౌరవంమే కాదు పిడిత వర్గాలన్ని అన్ని గర్వపడాల్సిన విషయం అన్నారు వరంగల్ వెళ్లిన వారిలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు బోడ్డు శ్రవణ్ కూమార్, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాము,ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి తాత్కాలిక వాయిదా

ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి మే 31)

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా జూన్ -02 సోమవారం ప్రజావాణి తాత్కాలికంగా వాయిదావేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జూన్ -02 సోమవారం నిర్వహించే ప్రజావాణి వాయిదాపై కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఉన్నందున వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరని తెలిపారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు.

## లబ్ధిదారులఎంపిక పథకాల అమలులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గడ్డం వినోద్ వెంకటస్వామి రామారావు పటేల్ ఎమ్మెల్సీలు కొమురయ్య దండే విఠల్ అధికారులతో సమావేశం నిర్వహించినారు వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, వానాకాలం పంట సన్నద్ధత పై అధికారులకు పలు సూచనలు చేసినారు అనంతరం మాట్లాడుతూ భూ భారతీ తో రైతుల కష్టాలను తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. అనిగత ప్రభుత్వం కాస్తూ కాలం తీసివేసి రైతులను కూలీలను చేసింది ట్రైబల్ ఏరియాలో ఉట్నూర్ ఐటిడిఎ కు 5000 ఇందిరమ్మ ఇండ్ల కేటాయించాం ఫర్టిలైజర్, కల్తీ విత్తనాలు అమ్మకాలు జరిపితే వారి పై కటిన చర్యలు తీసుకుంటాం. అని లబ్ధిదారుల ఎంపిక, పథకాల అమలులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క హెచ్చరించినారు

## ఎల్బీనగర్ కామినేనిహాస్పిటల్లో చికిత్స పొందు మృతి .

(ప్రజా గొంతు ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ). మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం

లెంకలపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుండ్ల కృష్ణవేణి క్యాన్సర్ తో పోరాడుతూ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించింది. ఆమె భర్త పదేళ్ల క్రితం మరణించాడు. కృష్ణవేణికి నలుగురు ఆడపిల్లలు. మూడో కూతురు ఝాన్సీ వివాహం శుక్రవారం జరగగా శనివారం కృష్ణవేణి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వారిది పేద కుటుంబం కావడంతో తమని ఆదుకోవాలని కృష్ణవేణి కూతుర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.



# తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమ నేత.

జిల్లా ఎంపీపీల మాజీ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ. జన్మదినం సందర్భంగా కల్లూరి హరికృష్ణ పై ప్రత్యేక కథనం.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 31:



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తెగించి కొట్లాడిన ఉద్యమ నాయకులు పట్టు బట్టి జట్టు కట్టి జనం కోసం పాటు పడే గొప్ప వ్యక్తి హరికృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు అంటూ వేనోళ్ళ పొగిడిన జనం నోట్లో నాలుకలా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మెదక్ జిల్లా ఎంపీపీలపురం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ జన్మదిన సందర్భంగా ముందస్తుగా వారి అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మెదక్ జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. హరికృష్ణ స్వగ్రామం మెదక్ జిల్లా శివంపేట మండలం, ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి ముత్యాలు రాణి దంపతుల ద్వితీయ కుమారుడు, రైతు కుటుంబం నుంచి వచ్చి అంచలంచెలుగా తన రాజకీయ ప్రస్తావాన్ని ప్రారంభించాడని చెప్పుకోవచ్చు. తెలంగాణ ఉద్యమ సమయంలో మండలస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బిఆర్ఎస్ అధినేత శ్రీ కె. చంద్రశేఖర రావు సారథ్యంలో అనేక నిరసనలు, సభలు, సమావేశాలలో పాల్గొనడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా శివంపేట మండల అధ్యక్షులు,మెదక్ జిల్లా యూత్ నాయకులు పైనమ్ సందీప్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఎంపీపీల పోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ సర్పంచ్ స్థాయి నుండి ఎంపీటీసీగా రెండు పర్యాయాలు గెలిచి, శివంపేట మండల ఎంపీపీగా రెండు పర్యాయాలు పనిచేయడం జరిగింది. అలాగే జిల్లా ఎంపీపీల పోరం అధ్యక్షుడిగా పనిచేయడం జరిగింది.ఎన్నో పదవులు పొందీ జనం మెచ్చిన జననాయకుడని రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు పేరు ప్రఖ్యాతలు గాంచిన వ్యక్తి అని తెలిపారు. మెదక్ జిల్లాలోనే ప్రజల మనిషిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించాడని అందరి వాడులా అన్నా అంటే నేనున్నా అంటూ పిలిస్తే పలికే నాయకుడు హరికృష్ణ అని చెప్పొచ్చు. అనంతరం చరవాణి ద్వారా మెదక్ జిల్లా మాజీ మాజీ ఎంపీపీల పోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ ఇంత ఆధర అభిమానం చూపిస్తున్న ప్రజా ప్రతినిధులకు మెదక్ జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సదా మీ సేవలో మీ నాయకుడు కల్లూరి హరికృష్ణ.



# చేనేత కార్మికుల కోసం ఎంతో కృషి చేసింది అహల్య భాయ్ హెూల్కర్

బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 31 :

హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో పుణ్య శ్లోక,లోకమాత రాణి అహల్య భాయ్ హెూల్కర్ 300 జయంతి ఉత్సవాన్ని బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రామకృష్ణ మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి ఇరువురు మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం వారి యొక్క ఉపాధి కోసం అదేవిధంగా చేనేత కార్మికుల కోసం అహల్యాబాయి ఎంతో కృషి చేశారని వారి కోసం అహిల్యాబాయి హెూల్కర్ తన పాలనలో మహేశ్వర్‌ను చేనేత పరిశ్రమ కేంద్రంగా అభివృద్ధి చేశారు. మహేశ్వర్‌లోని రాజవాడా గోడల డిజైన్లను ఆధారంగా తీసుకుని ప్రత్యేకమైన మహేశ్వరి సారీలను తయారు చేయాలని ఆమె ప్రేరణ ఇచ్చారు. ఈ విధంగా చేనేత పరిశ్రమకు ప్రోత్సాహం ఇచ్చి, స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ఆమె స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ఈ విధంగా, ఆమె చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారు. ఈ విధంగా, అహిల్యాబాయి హెూల్కర్ చేనేత పరిశ్రమ అభివృద్ధి, మహిళల కోసం ఉపాధి అవకాశాలు కల్పించడం మరియు చేనేత పరిశ్రమకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా చేనేత కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో భూత అధ్యక్షులు బాసాని నవీన్, కోమటి రాజశేఖర్, బత్తుల రాజేష్, మునుకుంట్ల రాజశేఖర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పోగాకు నిరోధక దినోత్సవం


ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహంతి వైష్ణవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకులో నికోటిన్ అనే పదార్థం వల్ల గుండె సంబంధిత శ్వాస సంబంధిత క్యాన్సర్ సంబంధించిన వ్యాధులు సంభవించే ప్రమాదం ఉంది కాబట్టి ఇటువంటి ఆరోగ్య సమస్యల వల్ల మనుషులు అకాల మరణం చెందడం జరుగుతుందని అన్నారు. కుటుంబాలను చిన్నాభిన్నం చేసే ఇటువంటి హానికరమైనటువంటి అలవాట్లు ఉంటే వెంటనే మానేయాలని అదేవిధంగా అలవాటు ఉన్నవారికి అర్థమయ్యే విధంగా చెప్పాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం వల్ల చేసిన వారి కంటే చుట్టుపక్కల ఉన్నవారికి ఆరోగ్యపరంగా ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు.బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బారోసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి,కోశాధికారి జల్లా రమేష్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూమ్ పాషా,మాజీ అధ్యక్షులు ఎలమొని శ్రీనివాస్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి,తాడూరి పరమేష్,గంగాదేవి రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఎస్సై నర్సిరెడ్డి,మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయి బృందావన క్షేత్ర 15వ వార్షికోత్సవ వేడుకలు

శ్రీ సాయి బృందావన క్షేత్ర 15వ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



నేతాజీ నగర్ కాలనీలో ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సాయి బృందావనం క్షేత్రం 15వ వార్షికోత్సవ పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. గుల్మోర్ పార్క్ నేతాజీ నగర్ లో సాయిబాబా మందిరం నిర్మాణం చేసి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం పురస్కరించుకొని వార్షికోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం జరిగింది పూజ, హెూమం, అర్చనలు, భజన కార్యక్రమాలు మరియు భక్తులందరూ పాల్గొని అర్చనలు చేయిస్తూ సంతోషంగా కాలనీవాసులు దేవాలయంలో సాయిబాబాను దర్శించుకున్నారు. నేతాజీ నగర్ గుల్ మోహర్ పార్క్ డాక్టర్స్ కాలనీ చుట్టుపక్కల కాలనీ వాళ్లు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి తృప్తిగా భోజనం చేయడం జరిగింది ముఖ్యంగా నిర్వాహకులు సుమారు 500 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం గొప్ప విశేషం. ఇంత గొప్పగా ఘనంగా గత 15 సంవత్సరాలలో ఎప్పుడు జరగలేదని భక్తులందరూ నిర్వాహకులను కొనియాడారు. పూజ తర్వాత భోజనాలకు ఆహ్వానించారు. భక్తులందరూ శ్రద్ధగా భక్తితో హృదయపూర్వకంగా పాల్గొనడం సంతోషంగా ఉందని పూజారి పేర్కొనడం ఆనందదాయకం కాలనీవాసులతోపాటు శేరిలింగంపల్లి వాసులు మరియు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జె.ఎ.సి. చైర్మన్ పాల్గొని పూజలు చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది ముఖ్యఅతిథిగా వచ్చిన బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా సాయిబాబా గుడిని ప్రతిరోజు లేదా ప్రతి గురువారం మీకు వీలున్నట్లు సందర్శించుకుని సాయిబాబాని తమ తమ సమస్యలు విన్నవించుకోవాల్సిందిగా, ప్రశాంతత అనేది దేవాలయము గుడిలోనే ఉంది సమస్యలు కూడా తీరిపోతాయి కష్టసుఖాలు జీవితంలో భాగమే. భక్తు లందరూ వార్షికోత్సవం పూజ వేడుక కు విచ్చేసి సహకరించి, పాల్గొని సఫలం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం కాలనీవాసులే కాకుండా చుట్టుపక్కల శేర్లింగంపల్లి వాసులు కూడా రావడం ఆనందాన్నిచ్చిందని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు పూజారి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ గొప్పగా పూజా కార్యక్రమాలు హెూమం కార్యక్రమాలు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా చేసినందుకు పూజారి తో పాటు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఉత్సాహంగా వార్షికోత్సవం జరుపుకుందామని అందరికీ అభివందనాలు తెలియజేసుకుంటూ భగవంతుని ప్రార్థించారు పూజా కార్యక్రమంలో మేస్త్రి వెంకటేశ్వర్లు కుటుంబం, నరసింహ మేస్త్రి కుటుంబం, సాయి భక్త బృందం ఆగమయ్య గౌడ్ యాకయ్య గౌడ్ కుటుంబ సభ్యులు, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజు కుటుంబ సభ్యులు, నాగేష్ నాయక్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి కుటుంబ సభ్యులు, నారాయణ, సాయి భక్తురాలు లలిత, మరియు సాయి సేవా భక్తురాలు పెద్ద ఎత్తున పాల్గొని మందిరంలో,సాయి బాబాను దర్శించుకున్నారు.

# సహకార సంఘం నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఏలూరి ఆనందరావు

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్  తిరుమలాయపాలెం సహకార సంఘం



కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి బదిలీపై ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం మర్లపాడు సహకార సంఘం కార్యదర్శిగా బదిలీ కాగా అదే శాఖలో సీనియర్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఏలూరి ఆనందరావు తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. తిరుమలయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ ఆయనను ఘనంగా శాలవాతో సత్కరించారు. సుమారు ఐదు సంవత్సరాలపాటు తిరుమలాయపాలెం సొసైటీ కార్యదర్శిగా పనిచేసిన మందపాటి శ్రీనివాసరెడ్డిని శాలవాతో సత్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న తిరుమలాయ పాలెం సహకార సంఘం సొసైటీని కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. నా పదవి బాధ్యతలు చేపట్టేటప్పటికీ కేవలం 45 లక్షల నికర లాభంతో ఉన్న తిరుమలాయ పాలెం సహకార సంఘాన్ని సుమారు కోటి యాభై ఆరు లక్షల నికర లాభం చూపించారని ఆయన తెలిపారు తిరుమలాయపాలెం సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో ఎరువుల గోడం ఆఫీస్ ను 65 లక్షల వ్యయంతో నిర్మించారని రెండు ప్రోలు సహకార సంఘం ఎరువుల గోడం షాపింగ్ కాంప్లెక్స్ ను సుమారు 45 లక్షల వ్యయంతో నిర్మించి జల్లేపల్లి సహకార సంఘం గోడం శిథిలావస్థకు చేరడంతో దాన్ని మరమ్మతులు చేయించారని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం సహకార సంఘం అభివృద్ధికి ఎంతో ఎంతగానో కృషి చేశారని ఆయన బదిలీపై వెళ్లడం బాధాకరమైన విధి నిర్వహణలో బదిలీలు సహజమే కనుక ఆయన వెళ్లిన వేంసూర్ మర్లపాడు సహకార సంఘాని కూడా అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఆయనను సత్కరించిన వారిలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామ్ రెడ్డి వైస్ చైర్మన్ చామకూరి రాజు, డైరెక్టర్లు కమ్మ కోమటీ నాగేశ్వరావు, ఎడ్లపల్లి నవీన్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ సౌజన్య, సూపర్ వైజర్ భరత్, బీరోలు సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సిబ్బంది ఏలూరి ఆనందరావు, దాసయ్య, బి రమేష్, ఈ. సైదులు, ఆర్ బేబీ, జె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్లాండ్ ఇన్స్టిట్యూడ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో పూల్ క్యాంపస్ డ్రైవ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 31 :




మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పూల్ క్యాంపస్ డ్రైవ్ లో భాగంగా బెంగళూర్ గ్రాండ్ కెమికల్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలకు హెచ్ ఆర్ వంశీ భరద్వాజ్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇందులో భాగంగా మూడు కళాశాలకు సంబంధించి విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. మూడు కళాశాల విద్యార్థులు మొత్తంగా కలిపి 100 మంది పాల్గొనగా అందులో 31 విద్యార్థులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పూల్ క్యాంపస్ డ్రైవ్ లో విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించమని ఫార్మసీరంగంలో ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని కష్టపడి పని చేసే తత్వం ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాగా అధిపతులు డాక్టర్ నవీన్ కుమార్,డాక్టర్ కల్లూరి సతీష్ కుమార్ మరియు కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమం

పరిగి కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ నాగుల శిల్ప
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)




పరిగి నియోజకవర్గ,ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేడు పరిగిలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ నాగుల శిల్ప హాజరై అవగాహన కల్పించారు. అనంతరం కార్మికులతో కలిసి ధూమపానానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, లీగల్ ఎయిడ్ కాన్సిల్ అడ్వకెట్లు గౌస్ పాషా, గోపాల్ నాయక్, రాము యాదవ్, కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో హాజరైన

శ్రీ బి.యస్.కేశవ్



ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి రోడ్డు సమీపంలో గల రాం ప్రసాద్ ఫంక్షన్ హాల్లో జరిగిన శ్రీమతి/శ్రీ దిన్నె జయలక్ష్మి శ్యాంసుందర్రావు (బాల్య మిత్రుడు) %రాజుజు%, నీటి పారుదల శాఖ డివిజన్ గారి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో శ్రీ బి.యస్.కేశవ్ హాజరై వారి దంపతులకు శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి వారికీ హృదయ పూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారి దంపతుల శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు అయన తెలిపారు.

# ఎన్ఎంసీ చైర్మన్ డా. బి.ఎన్. గంగాధర్ తో సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) చైర్మన్ డా. బి.ఎన్. గంగాధర్ తో తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టి-జూడ) ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంలో పిజి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని వారు హైలైట్ చేశారు. జూనియర్ డాక్టర్లు ఎదుర్కొంటున్న అధిక ఒత్తిడి, తీవ్రమైన విధుల వల్ల వచ్చే మానసిక సమస్యలు పరిష్కరించాల్సిన అవసరాన్ని కూడా వివరించారు. ప్రతి మూడు నెలలకు టీ-జూడతో సమావేశాలు నిర్వహించాలని, సమస్యలను నిరంతరం చర్చించి పరిష్కరించాల్సిందిగా ఎన్ఎంసీకి అధికారికంగా వినతి పత్రం సమర్పించారు. అలాగే, తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో స్టైఫండ్ అసమానతలు, అసంగతులు కూడా ఈ సందర్భంగా ప్రస్తావించబడ్డాయి. జూనియర్ డాక్టర్ల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోరాటం చేస్తూ, ఈ సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఇచ్చినందుకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినట్టు టీ-జూడ ప్రతినిధులు పేర్కొన్నారు.

# తెలంగాణ గురుకుల పాఠశాల (బాలికలు)




చౌటుప్పల్ ప్రిన్సిపల్ శ్రీమతి కె సరోజమ్మ పదవీ విరమణ సందర్భంగా గురుకుల పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు పోలోజు మాధవాచారి గార్లు ఘనంగా సన్మానం చేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రిన్సిపాల్ మేడం గారు 2018 నుండి నేటి వరకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించినప్పడి నుండి విద్యార్థుల చదువు కొరకు పాఠశాల అభివృద్ధి కోసం తమ సాయిశక్తుల కృషిచేసి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా విద్యాబోధన ప్రతి చేసి విద్యార్థుల యొక్క ప్రేమానురాగాలు పొందినారు సరోజమ్మ మేడం గారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాంఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు స్మిత లలిత శ్రీలత స్వాతి సరిత గీత నాగలక్ష్మి గాలి బ్ మెట్టు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గురు పీఠం ఆహ్వాన పత్రికను ఎంపీకి అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 31 :



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో జూన్ 5 తేదీ శ్రీ గురుపీఠం దత్తాత్రేయ స్వామి మరియు షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్ రావు మరియు బీజేపీ యువ నాయకులు అశోక్ సాదుల ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు కు ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్, ఫౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ , గౌరవ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , రాజ్యం భిక్షపతి యాదవ్ , వంజరి కొండల్ తదితరులు కలిసి ఎంపీ కి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.

# కొనసాగుతున్న క్రికెట్ క్రీడలు

ప్రజా గొంతుక న్యూస్,(మే31) సూర్యాపేట :



జిల్లా కేంద్రంలోని కుడకుడ లో జిజేఆర్ సూర్యాపేట నియోజకవర్గం ప్రీమియం లీగ్ 6వ రోజు శనివారం క్రికెట్ క్రీడలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. మొదటి మ్యాచ్ లో ఎస్ సి సి వర్సెస్ ఎస్ ఆర్ సి లు తలపడగా ఎస్సీసీ గెలుపొందారు. రెండో మ్యాచ్లో ఆర్ జె ఎస్ వర్సెస్ బిసిసి తలపడగా ఆర్జేఎస్ గెలుపొందారు. మూడో మ్యాచ్లో కె ఎల్ ఎస్ సి వర్సెస్ సిటీ టాలెంట్ బాయ్స్ తలపడగా సిటీ టాలెంట్ బాయ్స్ గెలుపొందారు. 17 రోజులపాటు జరిగే ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి లక్ష రూపాయల మొదటి బహుమతిని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, 50వేల ద్వితీయ బహుమతిని ప్రముఖ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్,శ్రీకాంత్, 30వేల మూడో బహుమతిని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణశ్రీనివాస్ ఇవ్వనున్నట్లు, గ్రౌండ్ దాతగా గుర్రం సత్యనారాయణరెడ్డి, క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు భోజన దాతగా వెన్న రవితేజ రెడ్డి ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి అనిల్ రెడ్డి,మణి,వెలుగు దేవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిబెల్లం టీ కాఫి షాప్ ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బాల కుసుమ డిజిటల్ పక్కన శనివారం తాటి బెల్లం టీ కాఫీ యజమాన్యం మొగుదాల రాకేష్ పాలకూర్ల గణేష్ లునూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభానికి అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,కాంగ్రెస్ మునుగోడు ఇంచార్జి పబ్బు రాజు గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తాటి బెల్లంచాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. తాటి బెల్లం పూర్వీకుల సాంప్రదాయ రుచి అని కొనియాడారు. శరీరంలో ప్రతి అవయవం కూడా ప్రయోజనాత్మకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,గుజ్జుల సురేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు సందగళ్ల విజయ,సతీష్ పోలోజు శ్రీధర్ బాబు, గోపనగోని లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ మండల మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, బత్తుల విప్లవ్,మొగుదాల రమేష్, జాల మల్లేష్,అనమోని గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూపతిపూర్ లో ముగిసిన వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో మే 1 నుండి మే 31 వరకు తెలంగాణ రాష్ట్ర క్రీడా మరియు యువజన క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నెల రోజులపాటు 14 సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ నైపుణ్యాలు నేర్చుకోవడం జరిగింది. ఈ శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి క్రీడారంగంలో ఉత్తమ క్రీడాకారులుగా పేరు ప్రతిష్టలు సాధించాలని మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు నాగరాజు విక్రమ్ రాము నాగరాజు జయంత్ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు



# ధరూరు మండలం కు నూతన తాసిల్దార్ గా నరేందర్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 31 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలంకు నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నరేందర్ గారిని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులునేడుమర్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువ కప్పి ఘనంగా సన్మానం చేసిన బహుజన్ సమాజ్ పార్టీ ధరూరు మండల ప్రధాన కార్యదర్శి దేవన్న మరియు రమేష్ గోపి, కృష్ణ, జాషువా, రవిలు ఉన్నారు.



# ఘనంగా నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండల కేంద్రం లో హిందూ మత కార్యకలాపాలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజమాతగా పేరుపొందిన మాల్యా రాజపురానీ శ్రీమతి అహల్య బయి హూల్కర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి మోహన్ రావు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాముడు మండల్ నాయకులు మరీదు రామారావు సైదేశ్వర రావు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 31 (ప్రజా గొంతుక):

నేడు స్వయంభు శ్రీ క్రిష్ణ స్వామి దేవస్థానందు శనివారం సందర్భంగా దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవుతారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల సహకారంతో ప్రతి శనివారం మరియు అమావాస్య రోజు భక్తులకు అన్నదానకార్యక్రమం ఏర్పాటు చేయించారు. అన్నదాత: ఎలుక రామకృష్ణ ( రాజు) తండ్రి ఎలుక గోవిందు సద్ద లోని పల్లి గ్రామ నివాసి స్వామివారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో: శ్రీకృష్ణ స్వామి పూజ అర్చకులు : పూజారి కృష్ణయ్య మరియు పూజారి పాండురంగ స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల నూతన తహసిల్దార్ గా వహీదా ఖాతూన్

ప్రజాగొంతుక,చౌడాపూర్:



చౌడాపూర్ మండల నూతన తహసీల్దార్ గా శనివారం రోజున బాధ్యతలు స్వీకరించిన వహీదా ఖాతూన్. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటాచారి,మండల ఎంపీడీవో సోమలింగం,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,వెంకటయ్య గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,చెన్నయ్య,గోపాల్ నాయక్,యాదయ్య,సంటీ యాదయ్య,తొంబా చిన్నయ్య,మన్యం,గోపాల్,శ్రీను,రమేష్,శ్రీశైలం,మణికంఠ,శరత్ కుమార్,మండల నాయకులు పాల్గొన్నారు.

# రాజమత అహల్య బాయి హెూల్కర్ 300 వ జయంతి ఉత్సవం..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 31, (ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బంగ్లా నుండి వైయస్సార్ చౌరస్తా వరకు పుణ్య శ్లోక సందర్భంగా ఈ కార్యక్రమం కన్వీనర్ రవి కుమార్ ఎక్బోటే ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ...అహల్యాబాయి మహారాష్ట్రలోని అహ్మద్ నగర ప్రాంతానికి చెందిన చౌండి గ్రామంలో జన్మించారు. ఆమె తన పాలన కాలంలో అనేక హిందూ ధర్మ కార్యకలాపాలు అద్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. యుద్ధ విద్యలలో స్త్రీలను ప్రోత్సహించి ఒక ప్రత్యేక మహిళా సేనను ఏర్పరిచారు. వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా చేశారు. అనేక చెరువులు త్రవ్వించి కాలువల ద్వారా నీరు సరఫరా చేసి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డారు. తన పాలన సమయంలో అహల్యా బాయి ప్రజా సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారు. ఆమె శివుని భక్తురాలు. మధ్యభారత మాళ్వా ప్రాంతాంలోనే కాక భారత దేశం అంతటా శివాలయాలు నిర్మించారు. ముస్లిం మతోన్మాదుల దాడులలో ద్వంసమైన అనేక ఆలయాలను పునర్నిమించారు. కాశీ, ద్వారక, మథుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్ ఇలా అనేక పుణ్యక్షేత్రాలలోని అలయాలను పునరుద్ధరణ

# జూన్ 3 నుంచి 10వ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు, జిల్లా కేంద్రంలో ఒక పరీక్ష కేంద్రం

డీఈఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :



– జూన్ 3 నుంచి 11 వరకు పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని జిల్లా వ్యాప్తంగా 332 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, జిల్లా కేంద్రంలోనే ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతిలో వివిధ సబ్జెక్టుల ఫలితాల్లో తప్పిన 332 మంది విద్యార్థులకు అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి జూన్ 11వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో నిర్వహించనున్నామని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. మొత్తం 332 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 212 మంది బాలురు, 120 మంది బాలికలు. ఈ పరీక్షల కోసం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో 1 కేంద్రాన్ని ఏర్పాటు చేశామని డిఇఓ తెలిపారు. హాల్ టికెట్లను ఇప్పటికే విడుదల చేశామని, విద్యార్థులు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి తీసుకొని విద్యార్థులు పరీక్షల సమయాన్ని కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కేవలం 5 నిమిషాల ఆలస్య సమయానికి మాత్రమే అనుమతిస్తారని ఆ తర్వాత అనుమతించమని డిఇఓ తెలిపారు.ప్రధానోపాధ్యాయులు, ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు విధిగా సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఇఓ రమేష్ కుమార్ ఒక ప్రకటనలో సూచించారు.

# కల్లూరి హరికృష్ణ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం.

శివంపేట మండల ఎంపీపీగా రెండుసార్లు విజయకేతనం. ఉత్తమ సర్పంచ్ గా రాష్ట్రపతితో నిర్మల్ పురస్కార్ అవార్డు.
ఎమ్మెల్యే నే తన లక్ష్యం అంటున్న కల్లూరి హరికృష్ణ. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 31:



తెలంగాణ రాష్ట్రంలోనే చతురత కలిగిన రాజకీయ నాయకుడిగా పేరు కల్లూరి హరికృష్ణ పేరు గడించారు.మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి ముత్యాలు రాణేమ్మ దంపతులకు ద్వితీయ సంతానంగా కల్లూరి హరికృష్ణ 1979 జూన్ 1న నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానలో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శ్రీ బాలాజీ కాన్వెంట్ స్కూల్ శివంపేట మండల కేంద్రంలో 1982 నుంచి 85 వరకు ఒకటవ తరగతి నుంచి మూడవ తరగతి వరకు చదువుకున్నారు. 1986 నుంచి 1993 వరకు తూప్రాన్ చిల్డ్రన్ స్కూల్ 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నారు. 1994 నుంచి 1996 వరకు హైదరాబాద్ నగరం ఎస్సార్ నగర్ లోని త్రివేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 1997 నుంచి 1999 వరకు ఎస్సార్ నగర్ లోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో డిగ్రీ పూర్తి చేశారు. ఇదే సమయంలో తన రాజకీయ గురువు మదన్ రెడ్డి కి ప్రియా శిష్యుడుగా 1999 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సాపూర్ నుంచి పోటీ చేసిన మదన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. అదే ఎన్నికల్లో హరికృష్ణ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మదన్ రెడ్డికి మద్దతుగా గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పటినుంచి 2003 సంవత్సరం వరకు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ పని చేశారు. 2006 సంవత్సరంలో హరికృష్ణ తెలుగుదేశం పార్టీ నుంచి ఎదుల్లాపూర్ సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. సర్పంచ్ గా ఎన్నికైన హరికృష్ణ తన రాజకీయ ఎదుగుదలకు ఇదే సరైన సమయం గా భావించి రాజకీయ వ్యూహంతో ముందుకు సాగారు. అందులో భాగంగానే మండలంలో ఉన్న సర్పంచ్ లందరి చేత మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా హరికృష్ణను ఎన్నుకున్నారు. ఇదే సమయంలో జిల్లాలో కూడా తనదైన ముద్ర వేయడానికి హరికృష్ణ తనకు తానుగా గుర్తింపు తెచ్చుకోవడానికి జిల్లా సర్పంచుల ఫోరం కోశాధికారిగా ఎన్నికై పనిచేశారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీలో మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, జిల్లా కార్యదర్శిగా ఒక పర్యాయం కొనసాగారు. అయితే రాజకీయంగా రాణించాలంటే, చిత్తశుద్ధితో ప్రజాసేవ చేయాలంటే, రాజకీయంగా కేవలం సర్పంచ్ పదవీ సరిపోదని గ్రహించి, ఒకపక్క రాష్ట్రంలో కే. చంద్రశేఖర రావు నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మలీ దశ ఉద్యమం ఎగసిపడుతూ ఉగ్రూతలు ఊగుతుంది. ఇదే సమయంలో హరికృష్ణ తెలంగాణ ఉద్యమం పైపు ఆకర్షితులై 2010 హత్నూర మండలం దౌల్తాబాద్ లో చౌరస్తాలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వచ్చిన కేసీఆర్ సమక్షంలో, హరికృష్ణ తన వెంట వచ్చిన 12 మంది తెలుగుదేశం సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసిలతో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే 2010 సంవత్సరంలో హరికృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన టిఆర్ఎస్ లో చేరిన తర్వాత శివంపేట మండలంలో క్షేత్రస్థాయి నుంచి తన అనుచర గణాలతో కలిసి గ్రామాలలో మహిళలను, రైతులను, యువజన సంఘాలను తెలంగాణ ఉద్యమ వైపు ఆకర్షితులను చేసి మండలంలో తెలంగాణ రాష్ట్ర సమితి బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడంలో తనదైన పాత్ర పోషించారు. ఒకపక్క సర్పంచ్ గా పని చేస్తూనే, సొంత గ్రామం పై ఉన్న మక్కువతో ఎదుల్లాపూర్ గ్రామాన్ని కేవలం రెండు నెలల సమయంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ప్రధాన కోడళ్ళల్లో చెత్త రింగులను ఏర్పాటు చేయించారు. ఎక్కడ కూడా మురికి కుపాలు, చెత్తాచెదారాలు, పెంట కుప్పలు లేకుండా ఎదుల్లాపూర్ ను ఒక అధునాతన గ్రామంగా, 100 శాతం సంపూర్ణ పారిశుధ్యంగా తన గ్రామాన్ని సుందరీకరించారు. హరికృష్ణ సేవలను గుర్తించిన కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి ఉత్తమ గ్రామంగా ఎదుల్లాపూర్ ను ఎంపిక చేసి, 2008 సంవత్సరంలో అప్పటి భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా హరికృష్ణ నిర్మల్ గ్రామ పురస్కారం అవార్డు అందుకున్నారు. అదేవిధంగా 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా శుభమా అవార్డు అందుకున్నారు. ఇదే సంవత్సరంలో అప్పటి మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డును సైతం హరికృష్ణ సొంతం చేసుకున్నారు. 2011 నుంచి ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 2014 వరకు పనిచేశారు. ఇదే సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో హరికృష్ణ మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామం నుంచి టిఆర్ఎస్ ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. అయితే ఎన్నికల్లో హరికృష్ణ వ్యతిరేకంగా రాజకీయ శక్తుల ఏకీకరణ జరిగి ఆయనను రాజకీయంగా ఎదగకుండా చేసేందుకు కుయుక్తులు పన్ని, ఎన్నికల ఓడించేందుకు తన ఇంట్లో జరిగిన ఒక ఘటనను ప్రాదేశిక నియోజకవర్గం లోని ఓటర్లకు గుర్తు చేస్తూ ప్రత్యర్థులందరూ ఎదుల్లాపూర్, తిమ్మాపూర్, చిన్నగొట్టిముక్ల గ్రామాలలో విషప్రచారం గావించిన మూడు గ్రామాల ప్రజలందరూ హరికృష్ణ వైపు నిలబడి హరికృష్ణ బంపర్ మెజార్టీతో ఎంపీటీసీగా గెలిపించారు. ఈ దెబ్బతో హరికృష్ణ ద్విముఖ వ్యూహం ముందు ప్రత్యర్థులందరూ చీత్తు అయిపోయారు. ఇదే సమయంలో హరికృష్ణ అంకుటీత దీక్ష, రాజకీయ సంకల్పంతో ఎంపీపీ కావాలనే దృఢ నిర్చయానికి వచ్చి టిఆర్ఎస్ తరపున గెలుపొందిన ఎంపిటిసి లందరూ, ఒక్కరు మినహా మిగతా ఎంపీటీసీ లు అందరూ హరికృష్ణ వైపు అనుకూలంగా నిలబడి టిఆర్ఎస్ పార్టీలోనే గట్టి పోటీ ఎదురైనప్పటికీ, టీఆర్ఎస్ హైకమాండ్ పార్శిల్ ఉత్తర్వులను కూడా హరికృష్ణ దిక్కరించి, 8 మంది ఎంపిటిసిల మద్దతుతో తొలిసారిగా ఎంపీపీగా ఎన్నికయ్యారు. అయితే హరికృష్ణ ఎంపీపీగా ఎన్నికైనప్పటి నుంచి నిర్విరామంగా, జిల్లాస్థాయి అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, మరొపక్కా రాజకీయ ప్రత్యర్థులతో నెగ్గుకు వస్తూ, మండలంలో అనేక రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ, శివంపేట మండలాన్ని జిల్లాలోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దారు. ఇదే సమయంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, తాసిల్దార్, ఇలా అందరినీ ఇప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, మండలంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మింపజేశారు. గ్రామాలలో ఉన్న ఇనుప స్తంభాలాను తొలగించి, సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. పాంబండలో దారికి అడ్డంగా ఉన్న బండను బ్లాస్ట్ చేయించి గ్రామానికి దారిని నిర్మించారు. కొన్ని గ్రామాలకు అంతర్గత సీసీ, బీటీ రోడ్లు, అలాగే లింకు మెటల్ రోడ్లు సైతం అభివృద్ధి చేశారు. మరోపక్క రాజకీయంగా అప్పటి మంత్రి హరీష్ రావు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటూ, హుజురాబాద్, కొడంగల్, నారాయణఖేడ్, మునుగోడు, స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో, అలాగే జిహెచ్ఎంసి, సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేస్తూ, త్రిముఖ రాజకీయ వ్యూహంతో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం రేయింబవండ్లు కష్టపడి చేస్తూ, వారిని గెలిపించడంలో కీలకంగా పనిచేశారు. 2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మండల కేంద్రమైన శివంపేట నుంచి ఎంపీటీసీగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొంది రెండవ పర్యాయం ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమయంలో మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిది, రాష్ట్రంలోనే ఉత్తమ ఎంపీపీగా, మంత్రి హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సభ్యుడిగా జిల్లా పరిషత్ లో సైతం పని చేశారు. 2021 సంవత్సరంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సోదరుడైన హవేలీ ఘన్ పూర్ ఎంపీపీ నారాయణరెడ్డి పేరును సూచిస్తూ, సీల్డ్ కవర్ లో ఉత్తర్వులు పంపింది. ఇక్కడ కూడా హరికృష్ణ తన రాజకీయ చతురత ప్రదర్శించారు జిల్లాలో ఉన్న ఎంపీపీలందరూ హరికృష్ణ నే, మా నాయకుడని, జిల్లా లోని ఎంపీపీ లందరూ ముక్తకంఠంతో ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షునిగా హరికృష్ణను ఎన్నుకున్నారు. 2023 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షణలో జరిగిన జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి హాజరై ఇక్కడి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను జాతీయ సదస్సులో సవివరంగా, వివరణలు ఇస్తూ, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మన్ననలు పొందారు. 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా హరికృష్ణ పోటీ చేసేందుకు, టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. కొన్ని కారణాలవల్ల హరికృష్ణకు పార్టీ టికెట్ రాకున్నా, ఆ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం హరికృష్ణ చిత్తశుద్ధితో పనిచేసీ తన ప్రతిభను కనబరిచారు. అయితే భవిష్యత్తులో తాను ఎమ్మెల్యేను అవుతానని అందుకు ప్రాణాళీక రచించుకొని హరికృష్ణ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ పునర్విభజనలో తూప్రాన్ గనుక నియోజవర్గ కేంద్రంగా ఏర్పడితే తూప్రాన్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు హరికృష్ణ ఇప్పటికే పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ఆయన శివంపేట, వెల్దుర్తి, మాసాయిపేట, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో ఇప్పటినుంచే విస్తృతంగా పర్యటిస్తూ, అక్కడ ఏ కార్యక్రమం జరిగిన అందులో భాగస్వామి అవుతున్నారు. ఆయా మండలాల రాజకీయ నాయకులు, కార్యకర్తలతో మమేకం అవుతూ అందర్నీ కలుపుకొని ముందుకు సాగిపోతున్నారు.

# పొగాకు ఉత్పత్తుల వినియోగంతో అనేక అనర్థాలు

డాక్టర్ నరేష్ మామిడి వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ
ప్రజా గొంతుక న్యూస్,(మే31)సూర్యాపేట :




ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న పొగాకు వినియోగాన్ని నివారించేలా ప్రతి ఒక్కరిని చైతన్యం చేయాలని జనరల్ అండ్ చాతీ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగాన్ని నివారించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు.ప్రజలు పొగాకు ఉత్పత్తులను అమ్మడం, కొనడం మానివేయాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగటాన్ని ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు.పోగాకుతో కలిగే అనేక అనర్థాలను నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పొగాకు ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల నోటి, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు వచ్చే ప్రమాదముందన్నారు.పొగాకు ఉత్పత్తులకు, పొగతాగే వారికి దూరంగా ఉండాలని సూచించారు.పొగాకు వల్ల అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ,బయ్య దయాకర్, సిబ్బంది నవిలే నాగరాజు, పేరెల్లి రియాజ్, సందీప్, మానస, సాయి, యామిని తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తీరాన నిర్మించిన మహాప్రస్థానాన్ని సందర్శించిన జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





మంచిర్యాల పట్టణంలో శనివారం ఇటీవల ప్రారంభించిన గోదావరి తీరాన నిర్మించిన మహా ప్రస్థానాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు సీతక్క , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేష్ దోత్రే ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా , నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఐ టీ డీ ఏ పీవో, ఖుష్బూ గుప్తా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్సీ దండే విటల్, తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు సందర్శించినారు



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

రచన : మండికారి బాలాజీ అడ్వకేట్
నాగర్ కర్నూల్ జిల్లా
సాకారమైన తెలంగాణ కల
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

తెలగాణకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసించి
జై తెలంగాణ అని నినదించి
మా నీళ్ళు నిధులు కొలువులు మాగ్గావాలని
అందుకు మా పాలన మాకు కావాలని
కోట్లాది గొంతులు గర్జించినయి
పాలకులను ఎదురించినయి

నిలువెల్లా గాయాలపాలైన తెలంగాణ
తన అస్థిత్వాన్ని కాపాడు కోవడానికి
ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని వేదికగా చేసుకొని
విద్యార్థులందరు సదువుకు సెలవులిచ్చి
బడిబాటనొదిలేసి పోరుబాటను పట్టి%శీ%ది
ఆందోళనలకు ఊపిరి పోసింది

యువకులు ఉద్యోగులు సబ్బండ వర్గాలు
తెలంగాణ వనరుల దోచుకుంటున్న వైనాన్ని
పాలకులు చూపిస్తున్న పక్షపాతాన్ని
అడుగడుగున నిరసించారు ఆందోళనబాట పట్టారు.

ఆంధ్ర పాలకులు ఎన్ని అడ్డ%శీ%కులు సృష్టించినా
బందూకులు ఎక్కుపెట్టినా
అక్రమ కేసులు బనాయించినా
అదరలేదు బెదరలేదు తెలంగాణ జనతా
ఉద్యమంలో దూకి గాండ్రించారు చిరుతల్లా

దాశరథి కాళోజీల ప్రేరణతో
జయశంకర్ మాటలతో
కవులంతా కలాలకు పదును పెట్టారు

కాళ్ళకు గజ్జెలుకట్టి భుజాన గొంగడేసి
జనపదాలను పండించారు
జానపద పాటలకు ప్రాణం పోసి
ధూమ్ ధామ్ నిర్వహించారు.
ఉద్యమ గీతాలతో చైతన్యం నింపారు
ఉద్యమాన్ని ఉరకలెత్తించారు.

ప్రభుత్వ కుట్రలని ఛేదించి
ఇనుప కంచెలు దాటుకుని
సర్కారు నిర్భంధాల నెదురించి
లాఠీ దెబ్బల నెదుర్కొని
రోకలిబండెత్తి రజాకార్ల తరిమిన ఐలమ్మ
దొర భూస్వాములకెదురు తిరిగిన కొమురం భీమ్
దేశముఖులను తరిమిన దొడ్డి కొమురయ్య
ఎందరో తెలగాణ వీరులను స్ఫూర్తిగ తీసుకొని
సాగిపోయారు సాగర హారానికై
ప్రభంజనమై కదిలారు మిలియన్ మార్చ్ కై
ఛలో ఉస్మానియాలో చేరి పిడికిల్లెత్తారు

తెలంగాణ రాదేమోనని
మా బ్రతుకులిక మారవేమో నని
నూనుగు మీసాల విద్యార్థులు యువకులు
ఉరికొయ్యల ముద్దాడి
తనకు తానే అగ్నికి ఆహుతి చేసుకొని
కదిలొచ్చే రైలుకెదురెళ్లి
తుపాకీతో పేల్చుకొని
జై తెలంగాణ అని నినదిస్తూ
ఆత్మ బలిదానం చేసుకున్నారు
స్వరాష్ట్రం కోసం ఒరిగిపోయారు

తెలంగాణ అమరవీరుల సాక్షిగా
అరాచక పాలననిక అంతం చేయాలని
సకల జనుల%శీ%దరు రాష్ట్రాన్ని దిగ్బంధించారు
దేశమంతటినీ కదిలించారు
దెబ్బకు కేంద్రం తల వంచింది
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి జై కొట్టింది

# అసంబద్ధమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలి

తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం జూన్ 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు 14 రోజులపాటు "బడిబాట" కార్యక్రమాన్ని జోరుగా నిర్వహిస్తోంది. వేసవి సెలవుల్లో కూడా ప్రతి శుక్రవారం తల్లిదండ్రుల సమావేశాలను ఏర్పాటు చేసి, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించడంతో పాటు, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో జూన్ నెల చివరి వరకు విద్యార్థుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు.అయినప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను సంబంధం లేకుండా గత విద్యా సంవత్సరం (2023%-%24) విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొనసాగించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 13వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలను అందించింది. అయితే, ఇది ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవన ప్రయత్నాలకు విరుద్ధంగా మారుతుందని విద్యా వేత్తలు అభిప్రాయపడుతున్నారు.ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల నమోదు ప్రక్రియ పూర్తయ్యే జూన్ చివరి వరకు వేచి ఉండకుండానే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను కొనసాగించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సంఖ్య పెంపు కృషికి ఆపద్ధర్మం ఏర్పడుతుందని ఆయన అన్నారు."తల్లిదండ్రుల సమావేశాలు మరియు బడిబాట కార్యక్రామాల ద్వారా విద్యార్థుల సంఖ్య కచ్చితంగా పెరుగుతుంది. దీన్ని పరిగణలోకి తీసుకోకుండా, గత విద్యా సంవత్సరం రికార్డులను ఆధారంగా చేసుకుని సర్దుబాటు చేయడం తగదు. విద్యార్థుల నమోదు ప్రక్రియ పూర్తయ్యే జూన్ చివరి వరకు సర్దుబాటు ప్రక్రియను నిలిపివేసి, తరువాత ఆవసరమైతే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలి," అని శేఖర్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)**





మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం శనివారం ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఫలాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందేలా అధికార యంత్రాంగం సమిష్టిగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, శాసనమండలి సభ్యులు మల్క కొమురయ్య, దండే విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, యాసంగి వరి ధాన్యం సేకరణ, ఖరీఫ్ సాగు సన్నద్ధం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. యాసంగి వరి ధాన్యం సేకరణ కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం సేకరించడం జరుగుతుందని, ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుతుందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్. ఓ. ఆర్. చట్టం- 2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత సమస్యలను జూన్ 2వ తేదీలోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం. రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు తమ భూములను స్వేచ్ఛగా సాగు చేసుకునేలా ఎలాంటి వివాదాలు లేకుండా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అత్యంత పేదవారికి జాబితాలో చోటు కల్పించడం జరుగుతుందని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి.వి.టి.జి.లు, ఇతర ఆదివాసీలకు 5 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్- 2025 సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, నైరుతి రుతుపవనాలు వస్తున్నందున విత్తనాలు, ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు విక్రయిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై, నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్య నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, నీటిపారుదల, వైద్య-ఆరోగ్య, వ్యవసాయ శాఖలు, సంబంధిత శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని చేపట్టిన కార్యక్రమాలపై కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా పాఠశాలలు, వసతిగృహాలు సిద్ధం చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి కౌమార దశ పిల్లల కొరకు పౌష్టికాహారం కొరకు చిక్కీలను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెన్ఫిట్స్, వేసవి సెలవులు ఇవ్వడం జరుగుతుందని, జీతాల పెంపుదల అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని, 35 వేల 700 అంగన్వాడీ కేంద్రాలను ప్రి-ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, 50 రకాల ఆట వస్తువులు అందించడం జరిగిందని, టీచర్లు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025లో భాగంగా పైలెట్ మండలంగా జిల్లాలోని భీమారం మండలం ఎంపిక చేయడం జరిగిందని, ఈ క్రమంలో భీమారం మండలంలోని 12 గ్రామపంచాయతీలలో 28 మంది సిబ్బందితో 4 బృందాలను నియమించి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఒక ప్రత్యేక సర్వే బృందంతో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2 వేల 148 దరఖాస్తులు రాగా 1 వేయి 10 సాదాబైనామాపై అందాయని, న్యాయస్థానంలో కేసులు కొనసాగుతున్నందున తీర్పు అనంతరం పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన 1 వేయి 138 దరఖాస్తులలో 741 ఇప్పటి వరకు పరిష్కరించడం జరిగిందని, మిగిలిన వాటిని జూన్ 5వ తేదీ లోగా పరిష్కరిస్తామని తెలిపారు. మిగిలిన మండలాలలో జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు మండలానికి 2 బృందాల చొప్పున ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో 2 వేల ఇండ్లు మంజూరు కాగా 991 ఇండ్లు గ్రౌండ్ ప్రక్రియ పూర్తయ్యాయని, నిర్మాణ దశను బట్టి బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం ఈ సమయానికి 1 లక్షా 35 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేయగా ఈసారి 1 లక్షా 77 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని. తెలిపారు. గతంలో పోల్చితే ఈసారి 1.5 / 2 రెట్లు అధికంగా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువుల రవాణా, విక్రయంపై చర్యలు చేపట్టామని, ఇప్పటి వరకు 34 మందిని అరెస్టు కాగా 871 కిలోల నకిలీ / నిషేధిత విత్తనాలను స్వాధీనపర్చుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా సరిహద్దులో అంతర్గత చెకోపోస్టులను ఏర్పాటు చేసి విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, అనంతరం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కిశోర బాలికల కొరకు ఇందిరమ్మ అమృతం పథకం క్రింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారుచేసిన చిక్కీల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా అటవీ అధికారి శివ్ అశిష్ సింగ్, పంచాయతీరాజ్, గృహనిర్మాణ, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా విలువలు మంట కలిసి పోతున్నాయి,

అమానుషత్వానికి ఇదే పరాకాష్ట,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు మే 31,

పటాన్‌చెరు పట్టణం, ఇంద్రేశం వద్ద గుప్తా హిల్స్ సమీపంలో చోటుచేసుకున్న విషాదకర ఘటన మనిషి క్రూరతను మళ్ళీ ఒకసారి ప్రపంచానికి చాటింది. ఒక అభాగ్య చిన్నారి ఇంకా జన్మించకముందే, పూర్తిగా అవయవాలు అభివృద్ధి చెందకముందే రోడ్డుపై విసిరేయబడింది. కనీస మానవత్వం లేకుండా ఒక అమాయక జీవాన్ని నిర్దాక్షిణ్యంగా త్యజించిన ఈ హృదయ విదారక సంఘటన స్థానికులను కుదిపేసింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత శిశువును పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో విచారణ కొనసాగుతుండగా, ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి అంత్యక్రియలు నిర్వహించబడ్డాయి,ఇది కనీస మానవతా గౌరవానికి నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి సంఘటనలు సమాజాన్ని మేల్కొనేలా చేయాలి. ఇది వ్యక్తిగతంగా కాక, మన మొత్తం వ్యవస్థపై మచ్చగా మిగులుతుంది. మహిళల ఆరోగ్యం, గర్భధారణ సమస్యలు, అభద్రతలు, సామాజిక ఒత్తిళ్లు ఇవన్నీ మూలకారణాలపై సమగ్ర అవగాహన అవసరం.



# ఉద్యమకారుల అకాంక్షలు

కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశిస్తున్నా-ప్రొ :కోదండరామ్
హైదరాబాద్: మే 31 గన్ పార్క్ ప్రజా గొంతు డెస్క్.



ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమ కారుల సంఘాలు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కోసం అమరులైన కుటుంబాలను అదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వము గుర్తించి రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల సందర్భంలో మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన కుటుంబాలకు 250 గజాల ఇళ్ల స్థలమును మరియు 30 వేల రూపాయల గౌరవ వేతనంగా ఇస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎం ఎల్ సి ప్రొ:కోదండరాం మాట్లాడుతు.. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్స్ ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లడం జరిగిందని, త్వరలోనే సానుకూల ప్రకటన వెలువడు తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి, తెలంగాణా అకాంక్షల వేదిక కన్వీనర్ కుమారస్వామి,రామగిరి ప్రకాష్, చంద్రన్న ప్రసాద్, బాకారం లావణ్య, అంజిరెడ్డి, పెద్ద యాదగిరి,డోలక్ యాదగిరి, నగేష్,ఎస్. రాజయ్య, ఎస్ మల్లేష్, యాదగిరి,ధనలక్ష్మి,సుచరిత, లలిత, అనురాధ, అంజలి, సుజి, స్వరూప రాణి, పద్మ తదితరులు.పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచుటకై

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాతాను విజయవంతం చేయాలి .
జిల్లా విద్యాశాఖ అధికారి కె,అశోక్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి
ప్రజా గొంతుక న్యూస్,(మే31) సూర్యాపేట:




తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచుటకై సూర్యాపేట పట్టణంలో ప్రచార జాత ప్రారంభించారు .సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె,అశోక్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి తో కలిసి ప్రచార జాత ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ,సమానమైన విద్య అందుతుందని, డిజిటల్ బోధన ,ఏకరూప దుస్తులు ,క్వాలిఫైడ్ టీచర్స్ అందుబాటులో ఉన్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు .సామాజిక స్పృహ కలిగిన సంఘంగా టీఎస్ యుటిఎఫ్ నిరంతరం ప్రభుత్వ బడుల పరిరక్షణకై చేస్తున్న కృషిని అభినందించారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై ప్రచార జాత నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో నే నాణ్యమైన ,సమానమైన, అంతరాలు లేని విద్య అందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ ఆదాయంలో సింహ భాగం ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లల విద్య కోసం ఖర్చు పెట్టడం ద్వారా ఆర్థికంగా సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఎల్కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించాలని ,తదనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య ,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు బి ఆడం, వి రమేష్, సిహెచ్ రమేష్, డీ.లాలు, డి శ్రీనివాసచారి ,సిహెచ్ వీరారెడ్డి ,బి పాపిరెడ్డి ,బి ఆనంద్ ,ఏ సీనయ్య ,ఎం వంశీ , జి నరేష్ , కే రాఘవులు,జి శ్రీనివాస్ ,బి చందు, డి శ్రీనివాస్ ,జి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీదర్శన్‌కార్యక్రమంలో కార్పొరేటర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 31,





రామచంద్రాపురం డివిజన్ లోని కాకతీయ నగర్, శ్రీ సాయి నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ అన్నారు. బస్తీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా శనివారం డివిజన్లోని కాకతీయ నగర్, సాయి నగర్ కాలనీలను కార్పొరేటర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షానికి నిండిన డ్రైనేజీ పైపు లైన్ లను కార్పొరేటర్ దగ్గర ఉండి సిబ్బందితో శుభ్రం చేయించారు. స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్య పరిష్కారానికి అధికారులు వెంటనే ఎస్టిమేషన్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షులు సాగర్, శ్రీ సాయి నగర్ కాలనీ అధ్యక్షులు వీర్ శెట్టి, అధ్యక్షులు శంకర్ యత్ నాయకులు నరేందర్ బాబు, ప్రభాకర్ రెడ్డి బ్రహ్మరాజు, భాస్కర్, జిహెచ్ఎంసి సూపర్వైజర్ పవన్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు తీసుకోకండి క్యాన్సర్‌కు దూరంగా ఉండండి

వినాయక్ నగర్ ఏఎన్ఎం వి.మంగ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

పొగాకు వల్ల కలిగే హానికర ప్రభావాలను నివారించడానికి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి అని వినాయక్ నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు పొగాకు అలవాటు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలి అని ఆమె సూచించారు.శనివారం, మధురానగర్ బస్తీ ధావఖానలో, అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం (వరల్డ్ నో టొబాకో డే) సందర్భంగా వినాయక్ నగర్ యుపిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుపిహెచ్సి సూపర్వైజర్ కాజయ రాణి హాజరై, పొగాకు దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.తదుపరి, మధురానగర్ ప్రాంతంలో గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు, నిరుద్యోగ యువతీయువకులు కలసి పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సరిత, యాకలక్ష్మి, ఝాన్సీ,జ్యోతి,స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



అనారోగ్యంతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ పట్టణ కేంద్రం గణేష్ నగర్ లో చోటుచేసుకుంది. చౌటుప్పల్ పట్టణ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గణేష్ నగర్ కు చెందిన గుర్జీ మైసయ్య (60), అనారోగ్యంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు గుర్జీ శివకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. తన తండ్రి గుర్జీ మైసయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. అనారోగ్య విషయమై ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యం అందించినట్లు తెలిపారు. అయినా తన తండ్రి తరచూ తాను బ్రతికి ఉండడం వలన ఎలాంటి ప్రయోజనం లేదని అంటూ ఉండేవాడని తెలిపారు. ఈనెల 30న శివకుమార్ తల్లిదండ్రులను పిల్లలను చూడడానికి గణేష్ నగర్ కి వచ్చాడు. అనంతరం తల్లిని పిల్లలను తనతోపాటు హైదరాబాదులోని తన ఇంటికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. అనారోగ్యంతో మనస్థాపానికి గురైన తన తండ్రి ఈనెల 30న ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం రాత్రి సుమారు 09:20 గంటలకు ఇంటి ముందు వరండాలో ఉన్న దూలానికి ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. వారి పొరుగు వారైనా తాండా లక్ష్మమ్మ, ఎస్ కె మున్నా లు దానిని గమనించి తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారని తెలిపారు. తన తండ్రి మరణం పై తనకు ఎటువంటి అనుమానాలు లేవని తెలిపారు. మృతుడి బ్ కుమారుడు గుర్జీ శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.




# టి.యు.సి.ఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి.

– సయ్యద్ హుస్సేన్ టియుసిఐ జిల్లా అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్,(మే31) సూర్యాపేట:

జూన్11 న హుజూర్నగర్ పట్టణంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్లో టియుసిఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులు సాధించుకున్న 8 పని గంటలను 12 గంటలుగా మార్చే కుట్రలో భాగమే నాలుగు లేబర్ కోడ్లు అని అన్నారు.కార్పోరేట్ శక్తుల కనుసనల్లో పాలన సాగిస్తున్న మోడీ కార్మికులందర్నీ బానిసలుగా మార్చేందుకు కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ పాత కార్మిక చట్టాలు నీరుగార్చే విధంగా చేస్తూ కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసి యాజమాన్యం లబ్ధి పొందేలా చేయటమే మోడీ ముఖ్య ఉద్దేశమని అన్నారు.మోడీ చేస్తున్న కుట్రలను కుతంత్రాలను ఎండగడుతూ కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం గత కార్యక్రమాలు సమీక్షించుకోని భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించుకోవడం కోసం జూన్ 11న హుజూర్నగర్ పట్టణంలో టియుసిఐ జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుంది. కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, కోశాధికారి ఎస్కే. వాజిద్, జిల్లా నాయకులు ఎస్కే. సయ్యద్, గులాం హుస్సేన్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ తాత మధు జన్మదిన వేడుకలు

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామంలో. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ జన్మదిన వేడుకలను. బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కీసర సంకీర్తరెడ్డి ఆధ్వర్యం ఆయన స్వగృహంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మోటపోతుల శీను, పల్లి నాగయ్య, పూలపొంగు మల్లయ్య, పోలె పొంగు శంకర్, సూరయ్య, సురేషు, సక్రం, శ్రీను, సైదులు, నరేష్, అక్షయ్, రాజారావు,గొర్ల కృష్ణ,మల్లయ్య, దుంపటి మల్లయ్య, సైదులు, అఖిలు, ప్రదీప్, వెంకన్న, రమేషు, నగేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వం పై ప్రజా ప్రతినిధులపై తప్పుడు వార్తలు ప్రచురించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ స్ట్రైబ్ డిజిటల్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తెలంగాణ సీఎం ఏ రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పరస్పరం దూషించుకున్నట్లు కించపరిచి విధంగా నిరాధార అసత్య కల్పితంతో కూడిన తప్పుడు వార్తను ప్రచురించి ప్రజలను సమాజాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. అసలు సీఎం ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాని, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరు కానీ కాలేదని పూర్తిగా తప్పుడు వార్తలు ప్రచురించి అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజాప్రతినిధులను అగౌరపరిచే విధంగా ప్రచురించిన తెలంగాణ స్ట్రైబ్ డిజిటల్ పై విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని చౌతుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెండి రాజు బోయ దేవేందర్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల్,సుర్వి నరసింహ గౌడ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బాబ షరీఫ్,బొబ్బిలి మురళి శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయ చైర్మన్, బొంగు జంగయ్య తదితరులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.



## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేత...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన కురాము శంకరమ్మ రాములు కూతురు కల్పన సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్.రేక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడు కు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు. వివాహానికి హాజరైన వారిలో పసుల శ్రీనివాస్ పిట్టల ఇస్తారి కురాము కనకయ్య కురాము భాస్కర్ పాతకోటి సత్యయ్య ఖురాము రాములు పసుల పరశురాములు కురామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన వాస్విక్ ఫౌండేషన్...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా బచన్నపేట మండలం ,రామచంద్రపురం గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 520 మంది పైగా పాల్గొని సద్వినియోగ పరుచుకున్నరు.గ్రామ ఫౌండేషన్ సభ్యులు ఆముదాల మల్ల రెడ్డి, ఆముదాల భూపాల్ రెడ్డి, బోడిగం చంద్ర రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి,ఇంద్ర రెడ్డి మరియు ప్రజలు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ కి మరియు ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కారుక్రమాలు మా గ్రామానికి మరెన్నో జరపాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ వైద్య బృందం 22 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఆముదాల భూపాల్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, ,యాకుబ్,అవినాష్,మహేంద్రవర్మ, ఉపేందర్,చంద్రమౌళి, రవీందర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలతోనే ప్రత్యేక గుర్తింపు

### ఘనంగా లైన్ మెన్ సోమేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్,(మే31) సూర్యాపేట : విధి నిర్వహణలో అందించిన సేవలతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని సూర్యాపేట టౌన్ వన్ ఏఈ సురేష్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయ ఆవరణలో టీజీఎస్ పిడిసిఎల్ లో వివిధ హోదాలలో పని చేసిన సూర్యాపేట టౌన్ వన్ లైన్ మెన్ చింతల సోమేశ్వర రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల సోమేశ్వర రావు తన విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసి ప్రత్యేక గుర్తింపును పొందారని అన్నారు.ఇచ్చిన పనిని పూర్తి చేయడంలో ముందుంటారని అన్నారు.అనంతరం సోమేశ్వరరావు మమత దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాయకులు వెంకటనారాయణ, భూక్య శ్రీను, వల్లపు రమేష్ , తోట్ల వెంకన్న , చింతల సాయి రిషిత, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాడీ క్రాఫ్ట్ క్లీనిక్ ,సెలూన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి మే 31 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బాడీ క్రాఫ్ట్ క్లీనిక్ ,సెలూన్ ను ప్రముఖ సినీ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ , కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ బ్యూటీ అండ్ వెల్ నెస్ సేవలు అందించేందుకు హైదరాబాద్ లో రెండవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ,బ్యూటీ అండ్ వెల్ నెస్ రంగంలో ఉన్న విస్తృత ఉపాధి అవకాశాలను ఉమెన్ ఎంటర్ ప్రైనర్స్ అందిపుచ్చుకోవాలని ఎమ్ఎల్ఏ గాంధీ తెలియచేసారు. తమ మొదటి బ్రాంచ్ బెంగలూరులో ఏర్పాటు చేశామని... రెండవది హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ఓ వెంకటేష్, తిరుపతి, నరేందర్ బల్లా, వరలక్ష్మీ, భవాని ,హరి కృష్ణ ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



శేరిలింగంపల్లి ప్రతినిధి మే 31 (ప్రజాగొంతుక) : ధూమపానం వల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలను కోల్పోతున్నారని మియాపూర్ ఏసిపి సి.హెచ్. వై శ్రీనివాస కుమార్ పేర్కొన్నారు.శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మియాపూర్ ఏసిపి సి.హెచ్. వై శ్రీనివాస కుమార్ పాల్గొని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ 1982 నుండి ఒక నినాదంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం పొగాకు ఉత్పత్తులు ( సిగరెట్ , బీడీ,చుట్ట, తంబాకు, గుట్కా మొదలైనవి ) తాగటం , తినటం పీల్చడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి ప్రజలలో అవగాహన పెంచి,పొగాకును , పొగాకు ఉత్పత్తులను ,పూర్తిగా మాన్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.యోగా, మెడిటేషన్, మార్నింగ్ వాక్ వంటివి అలవాటు చేసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరు నడక, వ్యాయామం, ధ్యానం, 40 నిమిషాల పాటు చేయాలని సాధ్యమైనంత మేర తాజా ఆకు కూరలు , పండ్లు , పాలు, పాల ఉత్పత్తులను , గుడ్లు , చేపలు, డ్రైఫ్రూట్స్ తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్ మరియు సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ. వాణిసాంబశివరావు,ప్రేమసింగ్, జిల్ మల్లేష్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు



శేరిలింగంపల్లి,ప్రతినిధి మే 31 (ప్రజాగొంతుక) : హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.




## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పిన్నింటి కావ్య శ్రీరెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేటమండలం,చిన్నరామచర్ల గ్రామానికి చెందిన కొత్త కరుణాకర్ కుమారుడు చిరంజీవి రుద్రాన్స్ పుట్టినరోజు వేడుకలు లిమ్రా గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండ మల్లేశం, బండారి అశోక్, ఊర్మిళ ,కృష్ణమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.